క్లుప్తంగా

విరాళం



మహాముత్తారం: మండలంలోని మాదారం గ్రామంలో నూతనంగా చేపడుతున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కాటారం పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి రూ.10వేలను విరాళంగా నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టు సంఘాల నిరసన

భూపాలపల్లి అర్బన్: మొగుళ్లపల్లి మండల జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి పట్టణంలోని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. దాడికి కారకురాలైన వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అడిషనల్ కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ప్రభాకర్, జల్ది రమేష్, సంతోష్, అంబాల సంపత్, శ్యామ్, శ్రీనివాస్, రాజు, రజినీకాంత్, వెంకటస్వామి, వంశీ, సతీష్, ఇంమ్రాన్, రవి, జగన్ పాల్గొన్నారు.

సాయం అందిస్తే ఇంజనీరింగ్ చేస్తా..

కాళేశ్వరం: తన పైచదువులకు దాతలు సాయం అందిస్తే ఇంజనీరింగ్ చేస్తా అని ఎంపీపీ సెకండ్ ఇయర్ పూర్తి చేసి జిల్లాలో మూడో స్థానం సాధించిన అశ్రభాను అన్నారు. తము నిరుపేద కుటుంబానికి చెందిన వారిమని తన తండ్రి మునీర్ కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సమస్యలతో డయాలసిస్ చికిత్స పొందుతున్నాడని తెలిపారు. పైచదువుల కోసం సాయం దాతలు సాయమందిస్తే చదువుతానని ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత



వెంకటాపురం(ఎం): మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మేకల రవి తన మొబైల్ ఫోన్‌ను జమ్మికుంట పరిధిలోని ఇల్లంతకుంట దేవాలయంలో ఈ నెల 5న పోగుట్టుకున్నాడు. ఈ మేరకు వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ రంజిత్ కుమార్, ఎస్సై తాజుద్దీన్‌లు తెలిపారు. ఎస్పీ గౌస్‌ఆలం ఆదేశానుసారం జిల్లా ఐటీ కోర్ టీంకు ఫిర్యాదు బదిలీ చేయగా వారు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కేసును చేధించారు. బాధితునికి మంగళవారం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించినట్లు సీఐ తెలిపారు. బాధితునికి మొబైల్ ఫోన్ తిరిగి అందించడంలో కృషిచేసిన సీఐ మేకల రంజిత్ కుమార్, ఎస్సై తాజుద్దీన్, ఐ టీ కోర్ టీం కానిస్టేబుల్స్ జహీరుద్దీన్, రాజేంద్రప్రసాద్, రహీం, మానస, దివ్యవాణిలను ఎస్పీ అభినందించారు.

పరిహారం చెల్లించాలి

ములుగు రూరల్: అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ కృష్ణా ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాలకు నష్టపోయిన పంటలకు క్వింటాకు మొక్కజొన్నకు రూ.20వేలు, వరి పంటకు 25వేలు, మిర్చి పంటకు రూ.50వేలు, పత్తి పంటకు రూ.40వేలు, పండ్ల తోటలకు రూ.75 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, బొమ్మిడి సాంబయ్య ఉన్నారు.

'ఉపాధి పనులు నిర్వీర్యం'

ములుగు రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బండారుపల్లి శివారులో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉపాధి పనులు చేసిన కూలీలకు నేటివరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. పని ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం, టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. కూలీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల వెంకటేశ్వర్లు, సురేష్, కిరణ్, రాజు, పూర్ణచారి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ



మహేందర్, 981 | వెన్నెల,971 | పున్నంచందర్, 963 | రంజని, 955 | అశ్రభాను, 946

నరేష్, 937 | మాధవి, 927 | దివ్యశ్రీ, 891 | ముక్తిప్రసాద్, 840 | నిఖిత, 453/500

గణపురం: మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మామిడి శ్రీహర్ష 985 మార్కులు, బైపీసీలో కన్నెబోయిన కిరణ్మయి 966, ఎంఈసీలో కల్యాణీ 931, ప్రథమ సంవత్సర ఎంపీసీలో ఫలితాల్లో సాధనవేణి ఉదయ్‌కిరణ్ 443, చెలుకాని శ్రీజ 430 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 63.1శాతం, ద్వితీయ సంవత్సరంలో 79.1శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

కాటారం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని గంగారం మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరంలో మహేందర్ 981, దుర్గం బైపీసీ రంజని 955మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల కళాశాలకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సం ఎంపీసీ విభాగంలో నిఖిత 453 మార్కులు సాధించింది.

చిట్యాల: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచారు. బైపిసీ ద్వితీయ సంవత్సరంలో మండల టాపర్‌గా యం.వెన్నెల 971, ఎం గోమాతి 966 మార్కులు సాధించారు. ఎంపీసీలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి తెలిపారు. అలాగే ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఎంపీసీలో పి.నరేష్ 937, బైపీసీలో కె.వైష్ణవి 880, సీఈసీలో కె.రాజ్‌కుమార్ 910 మార్కులు సాధించారు. జిల్లాలోనే ఎంపీసీలో పి.నరేష్ మొదటి ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శరదృతి పేర్కొన్నారు. అలాగే మోడల్ స్కూల్‌లో బైపీసీలో భరత్ 959, ఏంపీసీలో సమీన్ 947 మార్కులు సాధించారు. కస్తూరిభా గాంధీ పాఠశాల విద్యార్థులు ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఇ.లక్ష్మీ 949 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు.

కాళేశ్వరం: తెలంగాణ వ్యాప్తంగా వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో కాళేశ్వరం గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా టాపర్లుగా నిలిచారు. మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్‌లో ముక్తిప్రసాద్ 840మార్కులు సాధించాడు. అదే గ్రామానికి చెందిన ఎండీ.అశ్రభాను ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో 946 మార్కులు సాధించింది.

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థి ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూప్‌లో లకావత్ పున్నంచందర్ 963 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీలో దివ్యశ్రీ 891, మల్లారం కస్తూరిబాగాంధీ పాఠశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో 928 మార్కులు సాధించింది.

మహదేవపూర్: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 470 మార్కుల గాను 393 మార్పులు సాధించిన ఎండీ సానియా టాపర్ నిలిచింది.

మహాముత్తారం: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 44విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 21మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిదంగా ద్వితీయ సంవత్సరంలో 62మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 42మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జీ ప్రిన్స్‌పాల్ రాజు తెలిపారు.అకుదారి మాధవి ద్వితియ సంవత్సరంలో 927 మార్కులు సాధించినుట్ల తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



మల్హర్: చెక్కు అందజేస్తున్న నాయకులు



మహాముత్తారంలో..

మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి రాంరెడ్డికి రూ.60 వేలు, ధారవత్ కిషన్‌కు రూ.28వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గాలి దుమారానికి దోమల కొమురయ్య, జాగరి ఎర్రయ్య, చిన్న ఓదెలు చెందిన ఇళ్ల పైకప్పు ధ్వంసం కాగా వారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు చంద్రకళ, సర్పంచ్‌లు లింగమూర్తి, కుమారస్వామి, రాజేశ్వరి కత్తెరసాల, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, నాయకులు తాజోద్దీన్, రాజయ్య, యశోధ, రామయ్య, సుమన్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సాహితి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. దీంతో ఆర్థిక సాయం కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60వేల విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు చెక్కును మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సాహితి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీజెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు ఉన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్: దళితబంధు లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ నోముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. దళితబంధులో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేసే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. నేడు (బుధవారం) చేపట్టే కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని జిల్లాలోని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, నాయకులు భరత్, మల్లయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని రామాలయంలో రెండో రోజు బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి నిత్యారాధన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణము, నవ కలశస్నపనము పూజలను ఆలయ అర్చకుడు ముడుంబా రఘునాథచార్యులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన హోమంలో ఆలయ చైర్మన్ నరేడ్ల భాస్కర్ దంపతులు, సర్పంచ్ మెడబోయిన అశోక్ దంపతులు, ఎంపీటీసీ పోషాల అనిత వీరమల్లు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు పల్నాటి రమేష్, మిల్కురి ఐలయ్య, చింతిరెడ్డి రమణారెడ్డి, బూర సమ్మయ్య, రామిడి లక్ష్మారెడ్డి, అంచూరి సతీష్, ల్యాగల సాంబయ్య పాల్గొన్నారు.

కూలీలకు నగదు రూపంలో చెల్లించాలి



మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

ఎస్ఎస్ తాడ్వాయి: తూనికాకు కూలీలకు డబ్బులు అకౌంట్‌లో జమ చేయకుండా నగదు రూపంలో చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తునికాకు సీజన్‌ను పంటగా భావించి రాత్రిబవళ్లు కష్టపడి ఆకు సేకరిస్తారన్నారు. వచ్చిన డబ్బులతో ఆర్థిక అవసరాల తీర్చుకుంటారని, ఈ సారి తునికాకు సేకరించిన కూలీల డబ్బులను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో డబ్బులు జమచేయడం వల్ల కొర్రీలు పెట్టి బ్యాంకు రుణాల కింద జమ చేసుకుంటారని దీంతో కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే బ్యాంక్ ఖాతాలో జమ చేసే విధానాన్ని రద్దు చేసేందుకు కలెక్టర్ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, జగదీష్, నాయకులు చక్రపాణి, లక్ష్మయ్య, సదానందం, మ హిపాల్, సూర్యనారాయణ, ముత్తయ్య ఉన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు

చిట్యాల: మండలంలోని నైన్‌పాక, చిట్యాల గ్రామంలో హనుమాన్ మాలధరించిన భక్తులు గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుడిలో హనుమాన్ చాలీసా, హనుమాన్ దండకం, అంగరంగ వైభవంగా హనుమంతుడికి పారాయణం చేశారు. అనంతరం గ్రామాలలో వీధుల వెంబడి హనుమాన్ శోభ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టెకొల్ల రమేష్, భక్తులు గూట్ల తిరుపతి, కట్టెకొల్ల రాజు, నూకరాజు, నక్కరాజు, మార్లెల దేవేందర్ రెడ్డి, బుర్ర చక్ర పాణి, గడ్డం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కారుమబ్బులతో రైతుల ఆందోళన



ధాన్యం కుప్పలపై కప్పిన పరదాలు

మహాముత్తారం: మండలంలో మంగళవారం కారుమబ్బులతో ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గండికామారం, నల్లగుంటమీనాజిపేట, వజినేపల్లి, మహాముత్తారం తదితర గ్రామాల్లో రైతులు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం కప్పలపై టార్పాలిన్లు కుప్పతూ ఆగమాగమయ్యారు.

నర్సరీ పరిశీలన



ఎడ్లపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న హరీశ్

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను, అలాగే ఎడ్లపల్లి, కొయ్యూరు, రుద్రారణ గ్రామాల్లోని నర్సరీలను ఏపీఓ గిరి హరీశ్ మంగళవారం పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన నర్సరీలోని మొక్కలకు ఉదయం, సాయంత్రం వాటరింగ్ చేయాలని, ఎత్తగా ఉన్న మొక్కలకి షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని వన సేవకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పంతగాని రాజేందర్, మాచర్ల రవి శంకర్, మెడగాని రాజయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



భూపాలపల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండల పరిధిలోని కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకొంది. గ్రామస్తులు, ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండలం చెల్పూరు గ్రామానికి చెందినబీరెల్లి సుదర్శన్ (48) కొత్తపల్లి గ్రామానికి అతడి బావమరిది ఇంట్లో జరిగిన శుభకార్యానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య సమ్మక్క ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. కుమారుడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామృష్ణ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రకాశ్‌రావు

మల్హర్: మండలంలోని కొండంపేట, చిగురుపల్లి, పాతరుద్రారం గ్రామాల్లో తాడిచర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్‌రావు మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అడ్డూరి కుమారస్వామి, పగడాల ధనలక్ష్మి నారయణ, వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ ఏనుగు నాగమణి లక్ష్మణ్, పీఏసీఎస్ డైరెక్టర్లు బొమ్మ రమేష్‌రెడ్డి, సంగెం రమేష్, రైతులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న గ్రామస్తులు

మహాముత్తారం: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో హన్‌మాన్ ఆలయ నిర్మాణం కోసం మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులు భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు సహకరించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమల పూల్‌సింగ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, హన్‌మాన్ భక్తులు జర్పుల పరంసింగ్, దరమ్‌సోత్ రమేష్, అజ్మీరా రాజు, కిషన్, నూకల నరేందర్, తగులం కిష్టయ్య, భూక్య చందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



భూమి పూజ చేస్తున్న నాయకులు

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌పార్టీ, దళిత నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర వినోద జగపతినాయక్, బీఆర్ఎస్ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు



సమ్మెకు మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు

కాటారం: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మంగళవారం మద్దతు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వంటావార్పు చేపట్టారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలిపారు. సమ్మె చేస్తున్న జేపీఎస్‌లను ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్‌రెడ్డి, అంగజాల అశోక్, కోడి రవికుమార్, బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తత అవసరం



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ క్రాంతి



వాజేడు: తీమోపాస్ మందు చల్లుతున్న సిబ్బంది

వాజేడు: ఎండలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ భారిన పడే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి క్రాంతి తెలిపారు. మండల పరిధిలోని అరుణాచలపురం, మొట్లగూడెం గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బాలింతలు, గర్భిణీలను పరీక్షించి మందులను అందజేశారు. కొంత మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఇంటింటా సర్వే చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అరుణాచలపురం, మొట్లగూడెం గ్రామాల్లో ఉన్న మురుగు కాలువల్లో తీమోపాస్ మందును చల్లారు. వైద్య పర్య వేక్షకుడు కోటిరెడ్డి, ఏఎన్ఎమ్ చాయా దేవి, అక్కెమ్మ, అరుణ, సరిత ఉన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

ఎస్ఎస్‌తాడ్వాయి: అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని ఎస్సై వెంకటేశ్వరరావు గొత్తికోయలకు సూచించారు. మంగళవారం మండలంలోని బయ్యక్కపేట సమీపంలోని గొత్తికోయగూడెంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెంలోని గొత్తికోయల కుటుంబ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావు గొత్తికోయలతో మాట్లాడుతూ.. అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దన్నారు. ఛతీస్‌గఢ్ రాష్ట్రం నుంచి కొత్తగా వచ్చిన వారి వివరాలను తెలిపాలన్నారు. అనుమానిత వ్యక్తుల సంచారంపై పోలీసుకు సమాచారం అందించాలని సూచించారు. బడీఈడు పిల్లలను బడీలో చేర్పించి చదివించాలన్నారు. చదువుతోనే సమాజంపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై శ్రావణ్‌కుమార్, సీవిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.